# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 147

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శనివారం 16 నవంబర్ 2024 | పేజీలు 6


## ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



5





# చిగురిస్తున్న ఆశలు

- 20న వేములవాడకు సీఎం రేవంత్ రాక
- బీఆర్ఎస్ హయాంలో జాడలేని అభివృద్ధి
- కొత్త పనుల ప్రతిపాదనలకు రంగం సిద్ధం
- సన్నాహాల్లో మంత్రి పొన్నం, విప్ ఆది

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్) రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రం .. దక్షిణ కాశీగా దేశంలోనే గుర్తింపు ... తెలంగాణ ప్రజల ఇలవేల్పు అయినా కూడా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి అడుగు ముందుకు పడటం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి ఇక్కడ అభివృద్ధి గురించి ఊదరగొట్టే ప్రకటనలు చేస్తూ వరాల జల్లులు కురిస్తూ వందల కోట్ల రూపాయల హామీలను కాగితాలలో చూపుతూ కాలయాపన చేస్తూ వచ్చింది. రాష్ట్రం ఏర్పడి .. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి దశాబ్దకాలం గడిచినా వేములవాడ మాత్రం భక్తులు ఆశించిన రీతిలో అభివృద్ధి అంగుళం మేరకు కూడా ముందుకు పడకపోవడం ఆవేదనను మిగిల్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి తొలిసారిగా ఈ నెల 20న వేములవాడలో పర్యటించేందుకు ముహూర్తం ఖరారు కావడంతో రాజన్న క్షేత్రం అభివృద్ధిపై ఇప్పుడు మళ్ళీ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.



6

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధిపై కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఈ నెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడలో పర్యటించేందుకు రంగం సిద్ధం కావడమే ఇందుకు కారణం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దశాబ్దకాలం పాటు పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణకు లోనైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి దేవస్థానానికి ఇకనైనా మహర్దశ పడుతుందనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. నానికి కాంగ్రెస్ సర్కారు తాజా బడ్జెట్ లో 50 కోట్ల రూపాయలను కేటాయించింది. సీఎం పర్యటనకు సంబంధించి శు క్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై అధికారులతో చర్చించారు. సీఎం పర్యటనలో భాగంగా దేవస్థానానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా కూడా యాదగిరిగుట్ట అభివృద్ధికే అధిక ప్రాధాన్యతనిచ్చారు. వేములవాడ అభివృద్ధి కోసం వీటీడీఏ పేరిట అథారిటీని ఏర్పాటు చేసినా నిధులను ప్రత్యేకించి కేటాయించకపోవడం.. దేవస్థానం అభివృద్ధి విషయంలో ప్రత్యేకించి చొరవ చూపిన దాఖలాలు లేకపోవడంతో ఇక్కడి భక్తుల్లో బీఆర్ఎస్ పాలన పట్ల అసహనం మరింతగా పెరిగిపోయిందని చెబుతున్నారు. ఈ కారణంగానే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి .. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి మద్దతునిచ్చి బీఆర్ఎస్ ను వేములవాడ ప్రాంత ప్రజలు దశాబ్దంన్నర తర్వాత తొలిసారిగా తిరస్కరించారు.

## డీసీసీ భాయి సాబ్ కన్నుమూత

సంతాపం ప్రకటించిన మంత్రి పొన్నం

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కె. హనుమంత రావు అమరొగ్యం తో చికిత్స పొందుతూ మృతి చెందారు. బాయిసాబ్ గా కార్యకర్తలు పిలిచే వారు. ఆయన మృతి పట్ల పలువురు నేతలు సంతాపం ప్రకటించారు . 1991 నుంచి 96 వరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా భాయిసాబ్ బాధ్యతలు చేపట్టారు . సీనియర్ నేతలతో సత్సమబంధాలు కలిగిఉన్నారు. కొంతకాలంగా అనారోగ్యం బారిన పడి చికిత్స పొందుతున్నారు.

5



## త్యాగానికి, దేశభక్తికి మారుపేరు సిక్కులు

3

గురునానక్ జయంతి సందర్భంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు

## పోలీసులు సేవ చేయడంలో ముందుంటారు




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఖాకీలంటే కాఠిన్యమే కాదు కరుణ కూడా ఉంటుందని... నిరూపించారు... కరీంనగర్ పోలీసులు... వివరాల్లోకి వెళితే కరీంనగర్ ఉమ్మిడి జిల్లా 1995 బ్యాచ్ ఆర్మ్ రిజర్వ్డ్ పోలీసులు ఒక సంఘం గా ఏర్పడి పలు సేవ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు... ఈ నేపథ్యంలో కరీంనగర్ పట్టణం 18వ డివిజన్లోని రేకుర్తిలో గల ప్రభుత్వ అందుల ఆశ్రమపాఠశాలలోని విద్యార్థులకు...బట్టలు ఆరేసుకునేందుకు షెడ్డు లేదని తెలుసుకొని సుమారు 50 వేయ్యిల రూపాయలతో రేకుల షెడ్డును నిర్మించి..నేడు వాడుకలోకి తీసుకొచ్చారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్మద మరియు అధ్యాపకుల బృందం పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు...నేడు ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు.. ఈ సందర్బంగా పోలీసులు విద్యార్థులకు పండ్లను పంపిణీ చేసారు.. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఏ.ఆర్. 1995 బ్యాచ్ కి చెందిన పోలీసులు పాల్గొన్నారు..

## జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో సత్తా చాటాలి..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: గుజరాత్లో జరగనున్న జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో సత్తా చాటి బంగారు పతకాన్ని కైవసం చేసుకొని తెలంగాణ రాష్ట్రానికి, కరీంనగర్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వుట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. కళాశాల కు చెందిన కంకణాల శ్రీవార్ 68వ జాతీయస్థాయి కళాశాలల అండర్ 19 స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక కాగా శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో శ్రీవార్ ను నరేందర్ రెడ్డి అభినందించారు. ఈనెల 23 నుంచి 28 వరకు గుజరాత్ లో నీ రాజకోటలో జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలను జరుగుతున్నట్లు తెలిపారు

## జిల్లా గ్రంథాలయం సందర్శన



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: అల్ఫోర్స్ ఇ-టెక్నో బాలికల పాఠశాల, కరీంనగర్, వావిలాలపల్లిలోని 8, 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థులు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా గ్రంథాలయాన్ని విద్యాసంస్థల చైర్మన్ డా.వి నరేందర్ రెడ్డి గారి ఆద్వర్యంలో సందర్శించడం జరిగింది. విద్యార్థులు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో వివిధ రకాల పుస్తకాలను చూసి, మన జ్ఞానాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చని, ఒంటరిగ గాని, గుంపులుగా గాని చదువుకోవడానికి ఉపయోగపడే గొప్ప ప్రదేశం గ్రంథాలయం అని ఆనందాన్ని, ఆసక్తిని తెలియపరిచారు. ప్రదర్శనకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రెజరీ అధికారి నాగరాజు సర్ మాట్లాడుతూ మనం చదువులపై మరింత సమర్ధవంతంగా దృష్టి సాదించడానికి, మన ఆలోచనలను, ఏకాగ్రతను, పఠనాశక్తిని పెంపొందించడానికి గ్రంథాలయాలు ఉపయోగపడతాయని తెలియచేశారు.

# గ్రూప్-3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ఈనెల 17, 18 తేదీల్లో జరిగే గ్రూప్-3 పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు) పేర్కొన్నారు. జిల్లాలోని 56 కేంద్రాల్లో 26,415 మంది పరీక్ష రాయనున్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లో హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రశ్నాపత్రాలను ఉన్నతాధికారుల సమక్షంలో భద్రపరిచారు. అనంతరం పకడ్బందీగా సీలు వేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాగులను లోనికి అనుమతించమని పేర్కొన్నారు. బయోమెట్రిక్ విధానం కారణంగా మెహందీ , టాటూలు పెట్టుకోవద్దని సూచించారు. వారి వెంట ఆర్డీవో మహేశ్వర్, సూపరింటెండెంట్ కాళి చరణ్, పలువురు అధికారులు ఉన్నారు.

# త్యాగానికి, దేశభక్తికి మారుపేరు సిక్కులు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: త్యాగానికి, దేశభక్తి కి మరోపేరుగా సిక్కులు అని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాదు మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. శుక్రవారం గురునానక్ జయంతి సందర్బంగా సిక్వాడిలోని గురుద్వారలో. కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్ తో కలసి ... నరేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. మత గురువులు , సిక్కు సోదరలతో కాసేపుమాట్లాడారు ... సిక్కు మత గురువులు నరేందర్ రెడ్డి కి ఘనస్వాగతం పలికి..సత్కరించారు..ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల నరనరాన దేశభక్తిని పెంపొందించిన గొప్ప వ్యక్తి గురునానక్ అని అన్నారు..భారతీయుల్లో దేశభక్తిని పెంపొందించిన వ్యక్తి గురునానక్ అని కొనియాడారు. గురునానక్ స్పూర్తితోనే వేలాది మంది సిక్కులు దేశ రక్షణకు కృషి చేస్తున్నారని చెప్పారు..ఈ కార్యక్రమంలో ప్రబంద్ కమిటీ అధ్యక్షులు సర్దుల్ సింగ్, సెక్రటరీ బిషన్ సింగ్,రణ్ బీర్ సింగ్, బల్ బీర్ సింగ్ తదితరులు ఉన్నారు..

# అల్ఫోర్స్ స్కూల్‌లో ఘనంగా కార్తీక మాసోత్సవ్



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: పూజలు, దానాలు చేయడం వలన ఎన్నో ఫలాలు పొందుతామని ప్రత్యేకంగా ఆయురారోగ్యాలు మెరుగుపడతాయని మరియు సుఖవంతమైన జీవితాన్ని గడుపవచ్చని పాఠశాల నిర్వాహకులు స్థానిక వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ లో పండుగ వాతావరణం తలపించే విధంగా కార్తీకపౌర్ణమి ఉత్సవాలను "అల్ఫోర్స్ కార్తీక మాసోత్సవ్" పేరుతో ఏర్పాటుచేసినటువంటి వేడుకలను సంప్రదాయబద్ధంగా వేదమంత్రోత్సారణల మధ్య జ్యోతిప్రజ్వలన చేసి శివకేశవుల చిత్రపటానికి పూలమాల వేసి పూజను ఆచరించి విద్యార్థులకు కార్తీక మాస విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ కార్తీకమాసంలో అనేక పూజాది కార్యక్రమాలను సంబరంగా నిర్వహించడం జరుగుతుందని మరియు చాలామంది కార్తీక మాసంలో వివిధ రకాలుగా దానాలను చేస్తారని తద్వారా వారు ఆనందమైన జీవితాన్ని గడుపుతారని పలు పురాణాల ద్వారా స్పష్టంగా తెలుస్తున్నదని చెప్పారు. మాసాలలో కార్తీకమాసం శివునికి అత్యంత ప్రీతికరమైనదని మరియు శక్తివంతమైనదని చెప్పారు. కార్తీకమాసంలో చాలా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని మరియు పాపాల నుండి విముక్తి పొందడానికై ప్రాతకాల సమయాన నది తీరాన ఉన్నటువంటి దేవాలయాలను నదిస్నానం చేసి సందర్శించి దీపదానాలు చేస్తారని తెలుపుతూ ప్రతి వ్యక్తి కూడా కార్తీక మాసం యొక్క విశిష్టతను తప్పని సరిగా తెలుసుకోవాలని తెలిపారు. వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు కార్తీక శోభ తలపించేవిధంగా నృత్యాలను చేశారు. విద్యార్థులు కార్తీకమాసం విశిష్టతను తెలిపేవిధంగా చేసినటువంటి దీపదానం, వనభోజనాలు, సత్యనారాయణస్వామి వ్రతం, లక్ష్మిపూజ కార్యక్రమాలు నిలిచాయి.

# సత్యనారాయణ స్వామి వ్రతంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃతిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి రథోత్సవంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన సత్యనారాయణస్వామి వ్రతంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో వెలిగించిన దీపకాంతులు ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కార్తీక పౌర్ణమి వేళ ఈ వ్రతం నిర్వహించడం శుభప్రదమని పేర్కొన్నారు. పురాణాల్లో సైతం కార్తీక పౌర్ణమి రోజు చేయవలసిన పూజలు, వ్రత విధానాల గురించి పండితులు పేర్కొనడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.సనాతన ధర్మంలో హింధువులకు అత్యంత ముఖ్యమైన పండుగలో కార్తీక పౌర్ణమి కూడా ఒకటని,పరమశివుడితోపాటు శ్రీమహావిష్ణువుకు కూడా అత్యంత ఇష్టమైన పర్వదినమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, రేణిగుంట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్కపల్లి రాజు, కవ్వంపల్లి యువసేన జిల్లా అధ్యక్షుడు నోముల అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్కపల్లి శ్రీధర్, తమ్మనవేని రాములు యాదవ్, సురేందర్ రెడ్డి, బోయినపల్లి కృష్ణ బాబు, ఎండి హసన్, రవి, వచ్చునూరు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో హుస్నాబాద్ గిరిజన బాయ్స్ సంక్షేమ హాస్టల్ లో బిర్సా ముండా జయంతి నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సర్వశిక్ష భియాన్ జిల్లా మానేటంగ్ అధికారి భాస్కర్ గారు నెహ్రూ యువ కేంద్ర జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ బిర్సా భగవాన్ భారతీయ అటవీ జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు. ఇతడు ముండా జాతికి చెందినవాడు.19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝూర?ండ్ ఆటవిక ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడు. 22 ఏళ్ల వయసు ( 1897) లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారు.తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉంది. ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆటవిక జాతుల నాయకుడు బిర్సా ముండా. బ్రిటిషు వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారతీయ స్వాత్రంత్ర్య పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా పేరును అత్యంత గౌరవంతో ప్రస్తావిస్తారు. కనీసం పాతికేళ్లు కూడా దాటకుండానే ఇవన్నీ సాధించడం వల్ల ఈయన ఘనత మరింత ఉత్కృష్టమైనదని అన్నారు.అయినా పోరాట స్ఫూర్తి ఈనాటి యువతకు అదర్శం అని అన్నారు. ఆయన ధైర్య సాహసాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో యువజన ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్,రాజు ,హాస్టల్ ప్రిన్సిపల్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన దేశానికి రోల్ మోడల్




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ఃతెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కుల గణన కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇది దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ లోని 22వ డివిజన్ పరిధి వావిలాల పల్లిలో చేపట్టిన కుల గణన ఇంటింటా సమగ్ర సర్వేను వెలిచాల రాజేందర్ రావు స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణి-శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేకు సంబంధించిన వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజేందర్ రావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మరింత పకడ్బందీగా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా సమగ్ర సర్వేను చేపట్టిందని పేర్కొన్నారు. సర్వే తో ఇంకా అనేక ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లుగా కుల గణన చేపట్టకుండా కాలయాపన చేస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. దేశంలోనే ఈ సర్వే ఆదర్శంగా నిలుస్తుందని, తద్వారా కేంద్ర ప్రభుత్వమే త్వరలో కులగణన దేశవ్యాప్తంగా చేప ట్టాల్సిన పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రజలంతా ఎలాంటి ఆందోళన చెందకుండా అన్ని వివరాలను సర్వే సిబ్బందికే అందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న దని రాజేందర్ రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణి-శ్రీనివాస్, కాంగ్రెస్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బిర్సా ముండా వ్యాసరచన పోటీలు



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ః మై భారత్ మేర యువభారత్ యువజన సర్వీసులు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము ఆదేశాల మేరకు మై భారత్ కరీంనగర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల బైపాస్ రోడ్ కరీంనగర్ లో శక్తి సాహసానికి ప్రతిక,అడవి బిడ్డలకు ఆరాధ్య దైవం అయినా బిర్సముండా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్ నాగార్జున కరీంనగర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర సమర చరిత్రలో సువర్ణ అక్షరాలతో ఎందరో వీరులు భారత భూమిలో జన్మించారు అందులో భగవాన్ బిర్సా ముండాను స్వతంత్ర ఉద్యమానికి ప్రేరణదాయకంగా కేంద్ర ప్రభుత్వం భగవాన్ బిర్సా ముండా జయంతిని గిరిజన స్వాభిమాన దినోత్సవం గా, జనజాతి గౌరవ దినోత్సవం గా నిర్వహించడంచాలా సంతోషకరం అని విద్యార్థులకు తెలపడం జజరిగింది. బిర్సా ముండా జి గురించి వ్యాసరచన పోటీ మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన అభ్యర్థులకు ముఖ్య అతిథుల చేత బహుమతి ప్రధానం చేయడం జరిగింది. వ్యాసరచనలో ప్రథమ బహుమతి కుమార మారుతి ద్వితీయ బహుమతి ఆర్ ఓంకార్ తృతీయ బహుమతి టి రాకేష్ ఉపన్యాస పోటీలలో ప్రథమ బహుమతి కే అనురూప్ సాయి ద్వితీయ బహుమతి కే మారుతి తృతీయ బహుమతి ఎస్ సోనేరావు లు బహుమతులు అందుకున్నారు.



## వివేకానంద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల రక్తదానం



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: స్థానిక వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ నలుగురు రక్తదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ %ఎ్ట్ర%. శ్రీనివాస్ గారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అశోక్ నగర్ కు చెందిన కంది రవికుమార్ 54 గారు గత వారం గుండె నొప్పి వచ్చి హాస్పిటల్ లో అడ్మిట్ కాగా అతని 3వాల్వ్స్ మూసుకొని ఉండడం చుసిన డాక్టర్స్ అతని పరిస్థితి విషమంగా ఉంది అని బంధువులకు తెలియజేశారు.తద్వారా అతనికి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దాని గురించి నాలుగు యూనిట్ల రక్తం అవసరమవుతుందని తెలుపగా వారు మమ్మల్ని సంప్రదించగా మా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ స్పందించి వారికి 4 యూనిట్స్ బి పాజిటివ్ రక్తదానం చేయడం అని తెలిపారు.

## కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా మెహమ్మద్ గౌస్ పాషా




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: నగరానికి తీగలగుట్ట పల్లి కి చెందిన మెహమ్మద్ గౌస్ పాషా ని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి గా నియమించడం జరిగింది తెలంగాణ ఇంచార్ ఫర్హాన్ అజ్మ గారి ఆదేశానుసరం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్ గారి ద్వారా ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృధి సంక్షమా పథకాలను ప్రజలలో తుసుకెళ్తానని గౌస్ పాషా అన్నారు.

## కన్నె స్వాముల అయ్యప్ప సేవా సమితి సభ్యుల మాలధారణ



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:ఈరోజు గోదాం గడ్డ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కన్నె స్వాముల అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాలాధారణ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ సమస్త లోక కళ్యాణం కొరకు మరియు హిందూ బంధువులందరూ చల్లగా ఉండాలని, సామాజికంగా ఆర్థికంగా అందరూ ఎదగాలని ఆ అయ్యప్పస్వామి వేడుకోవడం జరిగింది.

## సాన్వి విద్యార్థికి అభినందన

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ సాన్వి జూనియర్ కళాశాల డిఫెన్స్ అకాడమీ విద్యార్థి లక్కం మణిరాజ్ గత నెలలో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రము లోని మనాలి సమీపంలో గల మౌంట్ పటల్స్ శిఖరాన్ని అధిరోహించాడు. 4200 మీటర్ల ఎత్తు గల శిఖరాన్ని వీరి బృందం కేవలం 10 గంటల్లో అధిరోహించి, దిగడం గుర్తించిన టి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తానిపర్తి తిరుపతిరావు, కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ లు మణిరాజ్ ను అభినందిస్తు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాన్వి కళాశాల వ్యాయామ శిక్షకులు మోహన్ అఖిల్,అజయ్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఆసుపత్రిలో పసికందు మృతి

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: ప్రసూతి వైద్యం కోసంహుజురాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి వెళితే అక్కడ వైద్యుల నిర్లక్ష్యానికి గర్భ శిశువు బలైంది.బాధితులు తెలిపిన కథనం ప్రకారం .. వివరాల్లోకి వెళితే.....కరీంనగర్ కు చెందిన కళ్లెం లక్ష్మి ప్రెగ్నెన్సీ డెలివరీ కోసం హుజరాబాద్ బుడిగ జంగ కాలనీలోని తన తల్లి గంధం రాజేశ్వరి వద్దకు వచ్చి, . ఇక్కడే ఉంటూ రెగ్యులర్ గా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకుంటుంది. లక్ష్మికి గురువారం రోజున సాయంత్రం పురిటినొప్పులు రావడంతో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తే . వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పిన వైద్యులు సమయానికి చికిత్స చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పుట్టిన ఆడ శిశు వు మృతి చెందిందని బాధితురాలి బంధువులు ఆరోపించారు. ఈ మేరకు గురువారం రాత్రి



మృతి చెందిన శిశు మృతదేహంతో బాధితురాలు లక్ష్మి భర్త కళ్లెం నాగరాజు, తల్లి రాజేశ్వరి, బంధువులు ఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. తమ పురిటి బిడ్డ మృతికి కారణమైన హుజరాబాద్ ప్రభుత్వ వైద్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోని, తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు తల్లి రాజేశ్వరి సర్కిల్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

# 5 రోజుల పాపకి అత్యవసరంలో బ్లడ్ అందజేత

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్ పట్టణంలోని సాయి సింధు చిల్డ్రన్ హాస్పటల్ లో మంథని రామయ్య పల్లి కి చెందిన అశోక్ వాళ్ళ5 రోజుల పాప కి బి ప్లస్ ఫ్రెష్ బ్లడ్ 40 ఎంఎల్ తక్కువ ఉందని తెలియగానే గాలిపెల్లి కుమార్ సంప్రదించగా బి పాసిటీవ్ కి చెందిన చేగూర్తి గ్రామ నివాసి అక్షయ్ ద్వారా క్షణాల్లోనే బి ప్లస్ రక్త అందించి ప్రాణాలు కాపడటం జరిగింది.దఆయుష్ బ్లడ్ బ్యాంక్ చర్వ తీసుకొని తొందరగా చేయటం వల్ల ప్రాణాపాయం ఎమ్ లేదు అని డాక్టర్ గారు తెలిపారు అది తెల్వగానే వారి సంబంధికులు సంతోషం వ్యక్తం చేశారు వారు గాలిపెల్లి కుమార్ కృతజ్ఞతలు తీయజేశారు ఈ సందర్భంగా గాలిపెల్లి కుమార్ గారు మాట్లాడుతూ ఆపద సమయంలో రక్త దానం చేయడానికి ముందుకు వచ్చిన అక్షయ్ కు నా తరపున ప్రత్యేకమైన ధన్యవాదములు. అలాగే ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తోటి వారు ఆపద లో



ఉన్నప్పుడు వారికి అండగా నిలవడం లో ఉన్న సంతోషం ఎన్ని కోట్లు పెట్టిన దొరకదు.రక్తం దొరకక చాలా మంది ఇబ్బంది పడుతున్న వాళ్ళకు నేను అండగా నిలుస్తునందుకు చాలా గర్వపడుతున్నాము. యువకులు రక్తదానం చేయడానికి ఎంతో ఉత్సహంగా ముందుకు రావాలని అన్నారు. రక్త దానం చేయండి ప్రాణ దాతలు కండి అని పిలుపునిచ్చారు.

# జర్నలిస్టు చిల్లా మల్లేశం తండ్రి లక్ష్మయ్య కన్నుమూత

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:దసీనియర్ జర్నలిస్టు, వీ6 వెలుగు నెట్వర్క్ %ర% స్టేట్ బ్యూరో ఇన్ చార్జీ చిల్లా మల్లేశం తండ్రి లక్ష్మయ్య(63) శుక్రవారం కన్నుమూశారు. కరీంనగర్ లోని అలుగనూరుకు చెందిన చిల్లా లక్ష్మయ్య మే 14న తన భార్య నర్సమ్మతో కలిసి టీవీఎస్ ఎక్సెల్ పై పొలానికి వెళ్లారు. తిరిగి ఇంటికి వస్తుండగా అలుగనూరు వద్ద హైదరాబాద్ వైపు నుంచి కరీంనగర్ కు వేగంగా, నిర్లక్ష్యంగా కారు నడుపుతూ వస్తున్న బైరినేని అజయ్ రావు వారి మోపెడ్ ను బలంగా ఢీకొనడంతో దంపతులిద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బంధువులు వెంటనే కరీంనగర్ లోని రెనే హాస్పిటల్ కు తరలించారు. నర్సమ్మ రెనే హాస్పిటల్ లోనే కోలుకున్నప్పటికీ లక్ష్మయ్య తలకు తీవ్ర గాయాలై పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. తలకు మేజర్ సర్జరీలు జరిగాయి. ఆయన ఆర్నెళ్లుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూనే శు



క్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. లక్ష్మయ్యకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన పెద్ద కుమారుడు, సీనియర్ జర్నలిస్టు మల్లేశంను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, వీ6 వెలుగు సీఈఓ, చీఫ్ ఎడిటర్ అంకం రవి పరామర్శించారు. శనివారం ఉదయం అలుగనూరు లో లక్ష్మయ్య అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# గిరిజన రైతులపై ప్రభుత్వం అక్రమ కేసులు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:లంగచెర్లలో ఫార్మా కంపెనీ పేరుతో లంబాడి ప్రజల భూములను లాక్కోవాలని చూస్తే ప్రజలు మా భూములు మాకే కావాలి మేము ఫార్మా కంపెనీకి ఇవ్వమని శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తే ప్రభుత్వం స్పందించకుండా నిమ్మకు నీ రెచ్చినట్టుగా వివరించడంతో అక్కడికి కలెక్టర్ గారు వెల్లిన సందర్భంగా మా భూములు మేము ఇవ్వమని మీరు ఇక్కడ ఎలాంటి సమావేశాలు పెట్టవద్దని ఆందోళన చేస్తే దానిని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గంగా మేము చేసేదే చట్టం నేను చెప్పిందే వేదం అంటూ చెప్పడంతో ఆందోళన నిర్వహించిన గిరిజన ప్రజలపై అర్ధరాత్రి గ్రామాలపై దాడి చేసి విచక్షణారహితంగా నిర్బంధాన్ని తలపించే విధంగా కరెంటు మరియు ఇతర సౌకర్యాలను



నిలిపివేసి అక్రమంగా లాటిఛార్జ్ చేసి నిర్బంధించి అక్రమ కేసులు పెట్టి గిరిజనుల జీవితాలతో వారి కుటుంబాలను రోడ్డు మీద పడే విధంగా ఎమర్జెన్సీని తలపించే విధంగా పరిపాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని యావత్ ప్రజాస్వామ్యవాదులు ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని గిరిజనులపై జరిగిన దాడిని సుమోటోగా స్వీకరించి ఈ దాడిలో పాల్గొన్న పోలీసులపై అట్రాసిటీ నమోదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని ఫార్మాసిటీ పేరుతో గిరిజనుల భూములను లాక్కోవాలని చూస్తున్న ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గిరిజన సంఘాల పక్షాన డిమాండ్ చేస్తున్నామని లేకుంటే గిరిజనుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారుపనిచ్చారు.లంబాడి ప్రజల ఓట్లతో అధికారంలో వచ్చిన రేవంత్ రెడ్డి గిరిజల్ల పైన దాడి చేస్తా ఉంటే గిరిజల్ల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధి ఎంతో అర్థమైందని ఎన్నికల్లో అనేక మోసపూరిత హామీలు ఇచ్చి గిరిజన డిక్లరేషన్ చెప్పి ఓట్లు దండుకున్న రేవంత్ రెడ్డి గారు రానున్న రోజుల్లో నిన్ను నీ పార్టీని భూస్థాపితం చేయక తప్పదని హెచ్చరించారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి వ్రతాలు

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యదేవుని సామూహిక వ్రతాలు అత్యంత వైభవంగా జరిగాయి. దేవాలయ అర్చకులు స్వామివార్లకు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్తీక పౌర్ణమి విశిష్టతను తెలిపి మూడు విడతలుగా సత్యనారాయణ స్వామి నిర్వహించారు. వ్రతం చేసుకున్న దంపతులకు స్వామి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు రాజేందర్, చైర్మన్ చల్ల హరికృష్ణ లు మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాలయం ఉదయం 7 గంటల నుండి మ. 3 గంటలకు వరకు మూడు బ్యాచ్ లు గా సాయంత్రం 6.30 ని. లకు నాలుగవ బ్యాచ్ గా వ్రతాలు చేసారు. వ్రత కార్యక్రమం అనంతరం దేవాలయం ఆవరణలో అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. 21 ఏళ్ల క్రితం ఈ గుడి నిర్మాణం జరిగిందని దినదినం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ దేవాలయం అభివృద్ధికి ఇతోదికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి



దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మల్లిఖార్జున రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో వ్రతం చేసుకున్న దంపతులకు, దేవాలయ దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు, అన్నదానంలో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటు చేశారు. కార్తీక పౌర్ణమితో పాటు, భక్తుల సౌకర్యార్థం వారు కోరుకున్న రోజున స్వామివారి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిత్యం దేవాలయ కమిటీ పర్యవేక్షణలో అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.సత్యదేవుని దేవాలయ స్వామివారిని దర్శించుకుని భగవత్ కృపకు పాత్రులు కావాలని కోరింది.

# గురుద్వారాను సందర్శించిన సుడా చైర్మన్

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: దేవుడు ఒక్కడే అని ఏక్ఓంకార్ సందేశంతో సమానత్వాన్ని బోధించి మానవాళికి సత్యం, అహింసలతో కూడిన ప్రేమ మార్గాన్ని చూపించిన గురునానక్ దేవ్ జయంతి, గురు పౌర్ణమి పురస్కరించుకుని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్రెడ్డి నగరంలోని గురుద్వారాను సందర్శించారు. నగర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు సర్దార్ ధన్నా సింగ్ ఆహ్వానం మేరకు గురుద్వారాను సందర్శించిన నరేందర్ రెడ్డి ఆమహనీయులను స్మరిస్తూ సిక్కు ప్రజలందరికీ గురుపరబ్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. గురునానక్ జయంతి సందర్భంగా సూడా చైర్మన్ హెూదాలో మొదటిసారి గురుద్వారాకు విచ్చేసిన నరేందర్ రెడ్డికి సిక్కు మత గురువులు ఘనస్వాగతం పలికి. సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయుల నరనరాన దేశభక్తిని పెంపొందించిన గొప్ప వ్యక్తి గురునానక్ అని అన్నారు..భారతీయుల్లో దేశభక్తిని పెంపొందించిన వ్యక్తి గురునానక్ అని



కొనియాడారు. వేలాది మంది సిక్కులు దేశ రక్షణకు కృషి చేస్తున్నారని చెప్పారు.

# కరీంనగర్‌లో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

- **33వ డివిజన్ అయ్యప్ప క్షేత్రంలో మహా పడిపూజ**
- **ఉయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పడిపూజ**
- **ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు**
- **మణికంఠ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన మేయర్**

కరీంనగర్, ఎలగందల్ టైమ్స్: కరీంనగర్లో కార్తీక మాస పర్వదిన వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. 33 వ డివిజన్ భగత్ నగర్ హరిహర అయ్యప్ప స్వామి క్షేత్రంలో కార్తీక పౌర్ణమి పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి.



హరిహర అయ్యప్ప క్షేత్రంలో ఉయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన మహా పడిపూజ కార్యక్రమానికి నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహా పడిపూజ లో మణికంఠ స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేద పండితులు మేయర్ దంపతులకు వేద మంత్రోచ్చరణలతో ఆశీర్వచనం ఇచ్చి... తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప క్షేత్రంల... అయ్యప్ప స్వాముల భక్తి భజన పాటతో మారు మ్రోగింది. అనంతరం మేయర్ యాదగిరి సునీల్ రావు భక్తులకు అల్పాహార వితరణ చేశారు. మహా పడిపూజ కార్యక్రమంలో స్వాములు భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలకు వెలిచాల రాజేందర్ రావు పరామర్శ ..



కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. ఇటీవల గంగుల కమలాకర్ తల్లి నర్సమ్మ మృతి చెందింది. ఈ మేరకు కరీంనగర్ లోని గంగుల కమలాకర్ ఇంటికి రాజేందర్ రావు వెళ్లి ఆయనను పరామర్శించారు. నర్సమ్మ మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బుధవారం పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మామ మాధవరావు మృతి చెందారు. దీంతో ఎమ్మెల్యే విజయరమణారావును ఎలిగేడు మండలం శివపెల్లిలోని ఆయన నివాసంలో రాజేందర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా మాధవరావు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కరీంనగర్ లోని 45వ డివిజన్ కార్పొరేటర్ పిట్టల వినోద అత్తమ్మ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను రాజేందర్ రావు పరామర్శించారు. తీగలగుట్టపల్లికి చెందిన దాసరి నారాయణ తండ్రి వెంకట్రాజం మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను రాజేందర్ రావు పరామర్శించారు. వెంకట్రాజం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఇందులో కాంగ్రెస్ నేత తుమ్మనపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ భాయి సాబ్ కన్నుమూత




కరీంనగర్, ఎలగందల్ టైమ్స్ :కరీంనగర్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కె. హనుమంత రావు అమరొగ్యం తో చికిత్య పొందుతూ మృతి చెందారు. బాయిసాబ్ గా కార్యకర్తలు పిలిచే వారు. ఆయన మృతి పట్ల పలువురు నేతలు సంతాపం ప్రకటించారు . 1991 నుంచి 96 వరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా భాయిసాబ్ బాధ్యతలు చేపట్టారు . సీనియర్ నేతలతో సత్సమబంధాలు కలిగిఉన్నారు . కొంతకాలంగా అనారోగ్యానికి చికిత్స పొందుతున్నారు.

### పార్టీ నిర్మాణం కోసం శ్రమించారు

సంపూర్ణ రాజకీయ అనుభవ శాలి కే.హనుమంతరావు..జిల్లా కాంగ్రెస్ పక్షాన వారికి శ్రద్ధాంజలి ఘటించారు మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ. జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏరడవెల్లి గ్రామానికి చెందిన %ఖ%. హనుమంతరావు (బాయ్ సాబ్) రాత్రి అకాల మరణం చెందడం పట్ల తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా యొక్క ప్రగాఢ సానుభూతిని పార్టీ శ్రేణులు తెలియజేసారు. పొన్నం ప్రభాకర్ ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షునిగా ఉన్నప్పుడు 1991 నుండి 96 వరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పార్టీకి సేవలు అందిస్తూ, పార్టీ నిర్మాణం కోసం చాలా శ్రమ పడ్డారు హన్మంతరావు. కార్యకర్తల పట్ల ఎంతో అభిమానాన్ని చూపిన హనుమంత రావు పేర్కొంది.








# చిగురిస్తున్న ఆశలు

**20న వేములవాడకు సీఎం రేవంత్ రాక**
**బీఆర్ఎస్ హయాంలో జాడలేని అభివృద్ధి**
**కొత్త పనుల ప్రతిపాదనలకు రంగం సిద్ధం**
**సన్నాహాల్లో మంత్రి పొన్నం, విప్ ఆది**

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రం .. దక్షిణ కాశీగా దేశంలోనే గుర్తింపు ... తెలంగాణ ప్రజల ఇలవేల్పు అయినా కూడా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధి అడుగు ముందుకు పడటం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి ఇక్కడ అభివృద్ధి గురించి ఊదరగొట్టే ప్రకటనలు చేస్తూ వరాల జల్లులు కురిస్తూ వందల కోట్ల రూపాయల హామీలను కాగితాలలో చూపుతూ కాలయాపన చేస్తూ వచ్చింది. రాష్ట్రం ఏర్పడి .. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి దశాబ్దకాలం గడిచినా వేములవాడ మాత్రం భక్తులు ఆశించిన రీతిలో అభివృద్ధి అంగుళం మేరకు కూడా ముందుకు పడకపోవడం ఆవేదనను మిగిల్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి తొలిసారిగా ఈ నెల 20న వేములవాడలో పర్యటించేందుకు ముహూర్తం ఖరారు కావడంతో రాజన్న క్షేత్రం అభివృద్ధిపై ఇప్పుడు మళ్ళీ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధిపై కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఈ నెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడలో పర్యటించేందుకు రంగం సిద్ధం కావడమే ఇందుకు కారణం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత దశాబ్దకాలం పాటు పాలకుల నిర్లక్ష్యానికి నిరాదరణకు లోనైన వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి దేవస్థానానికి ఇకనైనా మహర్దశ పడుతుందనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. నానికి కాంగ్రెస్ సర్కారు తాజా బడ్జెట్ లో 50 కోట్ల రూపాయలను కేటాయించింది. సీఎం పర్యటనకు సంబంధించి శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై అధికారులతో చర్చించారు. సీఎం పర్యటనలో భాగంగా దేవస్థానానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా కూడా యాదగిరిగుట్ట అభివృద్ధికే అధిక ప్రాధాన్యతనిచ్చారు. వేములవాడ అభివృద్ధి కోసం వీటీడీఏ పేరిట అథారిటీని ఏర్పాటు చేసినా నిధులను ప్రత్యేకించి కేటాయించకపోవడం.. దేవస్థానం అభివృద్ధి విషయంలో ప్రత్యేకించి చొరవ చూపిన దాఖలాలు లేకపోవడంతో ఇక్కడి భక్తుల్లో బీఆర్ఎస్ పాలన పట్ల అసహనం మరింతగా పెరిగిపోయిందని చెబుతున్నారు. ఈ కారణంగానే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి .. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి మద్దతునిచ్చి బీఆర్ఎస్ ను వేములవాడ ప్రాంత ప్రజలు దశాబ్దంన్నర తర్వాత తొలిసారిగా తిరస్కరించారు.

## కేటీఆర్ ఇలాకా అయినా కూడా..

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థాన అభివృద్ధి కాగితాలకే పరిమితమైంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ యాదగిరి గుట్ట తరహాలో వేములవాడను అభివృద్ధి చేస్తామంటూ నాటి సీఎం కేసీఆర్ ప్రకటించారు. అథారిటీలను, ప్రత్యేక అధికారులను నియమించారు. 100 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని హామీలిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోనే వేములవాడ ఆలయం ఉన్నా కూడా వేములవాడపై ఆది నుంచి గులాబీ నేతలు చిన్నచూపు చూస్తూనే వచ్చారు. పైగా ఎప్పటికప్పుడు ప్రజలను మభ్యపెట్టడానికి వీలైనంత మేరకు వరాల జల్లులు కురిపించుకుంటూ పోయారు. స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన తర్వాత కూడా వేములవాడలో అభివృద్ధి అంగుళం కూడా ముందుకు జరగకపోవడం .. మరోవైపు యాదాద్రిని తిరుమల స్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధి పనులు దగ్గరుండి జరిపించడం వంటి వాటితో ఉద్దేశ్యపూర్వకంగానే వేములవాడ దేవస్థానం పట్ల చిన్నచూపు చూస్తున్నారనే భావన బలంగా వ్యక్తమైంది. దశాబ్దంన్నర కాలంగా వేములవాడ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గుండెల్లో పెట్టుకొని ప్రతీ ఎన్నికల్లో పట్టం కడుతూ వచ్చినా .. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నా వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై శీతకన్ను వేయడంతో భక్తులు కూడా అభివృద్ధి విషయంలో ఆశలు వదులుకున్నారు.

## వందల సంవత్సరాల చరిత్ర...

వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయానికి వందల సంవత్సరాల చరిత్ర ఉంది. తెలంగాణ రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచీ భక్తుల పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.ప్రతి సోమవారం, శనివారం... 50 నుంచీ 70 వేలకు పైగా మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటున్నారు. ప్రతి రోజూ... 30 వేలకు పైగా భక్తులు దర్శించుకుంటున్నారు. ప్రతి యేటా... ఆలయం ఆదాయం కూడా పెరుగుతూ వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ క్షేత్రంగా భాసిల్లుతున్నా ఈ ఆలయం అభివృద్ధి కాగితాలను దాటడం లేదు. దేవుడి చెరువును వెడల్పుతో పాటు... రిటర్నింగ్ వాల్ ను మాత్రం నిర్మించి చేతులు దులుపుకున్నారు. చెరువు సుందరీకరణ హామీని అటకెక్కించారు. బైపాస్ రోడ్లను కాస్తా వెడల్పు చేసి వదిలి పెట్టారు. మిగతా పనులు ముందుకు సాగ లేదు. ఈ ఆలయం పరిసర ప్రాంతాల్లో వాస్తు ప్రకారం నిర్మిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆలయం కంటే ఎత్తులో కట్టడాలు ఉన్నాయి.. అదే వి ధంగా రోడ్లు ఇరుకుగా ఉండటంతో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్లను వెడల్పు చేస్తామని చెప్పినా దశాబ్దకాలంలో ఆ దిశగా చొరవ తీసుకున్న వారే లేకుండా పోయారు. కళ్యాణ కట్ట, ధర్మగుండం, వసతి గృహాలను నిర్మిస్తామంటూ ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ పనులు మందుకు సాగలేదు. ఇప్పటికీ.. భక్తులకు వసతి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు. సోమవారంతో పాటు ఇతర పర్వదినాల్లో.. భక్తులు ఎక్కువగా వస్తున్నారు.. వారికి... వసతి సౌకర్యం లేకపోవడంతో ఆరుబయటనే నిద్రిస్తున్నారు. ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

## కాగితాల్లోనే నిధుల వరద

వేములవాడ పుణ్యక్షేత్రం అభివృద్ధికి యేటా 100 కోట్లు విడుదల చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. వందల కోట్ల రూపాయలతో ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని భక్తులు గంపెడాశలు పెట్టుకుంటే పాలకులు చేతులెత్తేసి శఠగోపం పెట్టారు. వేములవాడ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులు కూడా దేవస్థానం అభివృద్ధి ఖాతాలోనే వేసుకొని ప్రకటించుకున్నారు. గుడిచెరువును అభివృద్ధి చేసి ట్యాంకు బండ్ తరహాలో నిర్మాణం మాత్రమే చేపట్టగలి గారు. ఇంతకు మించి ఆలయానికి సంబంధించి.. భక్తులకు సంబంధించి ప్రత్యేక నిర్మాణాలు చేపట్టిన దాఖలాలు లేవు. ఆలయ అధికారులు 410 కోట్లతో భక్తుల సౌకర్యాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నిధుల విడుదలలో జాప్యంతో ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రాజన్న గుడి చెరువు అభివృద్ధితో పాటు వసతి గదుల నిర్మాణం, సెంట్రల్ బస్టాండ్ల నిర్మాణం కోసం చేపట్టే భూసేకరణ పనులు కూడా ముందుకు సాగ లేదు . గుడి చెరువు అభివృద్ధి కోసం 121 ఎకరాల భూమిని సేకరించాలనే లక్ష్యం పెట్టుకున్నా... 35 ఎకరాల భూమిని మాత్రమ సేకరించగలిగారు. ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు... నిధుల కొరతే ప్రధాన సమస్యగా మారింది.







## సీఎం రాకపై ఆశలు..

ఇప్పుడు ప్రభుత్వం మారింది. గతం లో ఇచ్చిన హామీ ల విషయం లో క్లారిటీ లేదు. అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పై ఇప్పటి ప్రభుత్వం కూడా స్పందించడం లేదు. అయితే బడ్జెట్ లో 50 కోట్ల రూపాయలు కేటాయించినా ఖర్చు చేయడంపై ఇటీవలి వరకు భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 20న వేములవాడకు రానుండటంతో భక్తుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. గతంలో చేసిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకొని శంకుస్థాపనలు చేసి పనులు మొదలుపెడుతారా .. లేక కొత్త ప్రతి పాదనలు సిద్ధం చేయనున్నారా అన్న దానిపై ఒకటి, రెండు రోజుల్లో క్లారిటీ రానున్నది. దీనిపై గురువారం హైదరాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దేవాదాయ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేసిన నేపథ్యంలో త్వరలోనే వేములవాడకు మహర్దశ పట్టడం ఖాయమనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.

**కాగితాలకే పరిమితమైన అభివృద్ధి**

ఆలయ అభివృద్ధి విషయంలో మాటల తప్పా..చేతలు కనబడటం లేదు..రాజన్న ఆలయానికి వచ్చే భక్తుల కు వసతి సౌకర్యం సరిగా లేదు..దీంతో ఆరు బయటనే నిద్రించే పరిస్థితి ఉంది.సోమవారం వస్తే.. భక్తులు భయపడుతున్నారు.. ఆలయ సమీపంలో నిద్రించే అవకాశం కూడా ఉండటం లేదు. వసతి గృహాలు ఉన్న శుభ్రంగా ఉండటం లేదు..అందులో నిద్రించడం కూడా కష్టంగా ఉంది..అన్ని ఇరుకు. ఇరుకు రోడ్లు.. దీంతో.. నడువడం కూడా కష్టంగా ఉంది. భక్తులు ఇబ్బంది గా నడుస్తున్నారు.ఏమైనా పర్వదినాలు జరిగినప్పుడు..నడువడం కుడా కష్టం..అంతే కాకుండా అనుబంధ ఆలయాలు అభివృద్ధి కీ నోచుకోవడం లేదు..బద్ది పోచమ్మ, భీమేశ్వర ఆలయం ఆశించిన అభివృద్ధి జరగలేదు.. అతి పెద్ద ఆలయం సరిగా అభివృద్ధి కాకపోవడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.